
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 30 నవంబర్ 2023 పేజీలు : 04


# ప్రజల ఆశలను వమ్ము చేయద్దు

- ప్రజల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో కలెక్టర్ పి. అరుణ్ బాబు



కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తున్న ప్రజలు

నల్లమాడ నవంబర్ 29 ప్రభాతవార్త,

సమస్యల పరిష్కారం కోసమే 'జగనన్నకు చెబుదాం'కార్యక్రమం చేపట్టామని వారి సమస్యలు పరిష్కారం అవుతాయాన్న ఆశతో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వారి సమస్యల పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. బుధవారం పుట్టపరి నియోజకవర్గంలోని మండల సమస్యలపై నల్లమాడలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అధ్యక్షతన మండల స్థాయి 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమాన్ని స్థానిక ఆర్డీటీ కార్యలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, డీఆర్‌ఓ కె.కొండయ్య, ఆర్డీఓ భాగ్యరేఖ, డీఆర్‌డిఏ పీడీ నరసయ్య జిల్లాలోని అన్నీ శాఖల అధికారుల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల అధికారులు ఇక్కడికి విచేశారు. ఉదయం 10గంటలకు ప్రారంభమైన 'జగనన్నకు చెబుదాం' స్పందన ప్రత్యేక కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, తొలుత ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. . అనంతర ం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు 'జగనన్నకు చెబుదాం' కార్య క్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మండలంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ఫిర్యాదుదారులు దాదాపు 138వరకు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆధికారులకు ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారదర్శక పాలన అందించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామస్థాయి సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టు తిప్పుకోకుండ సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. 'జగనన్నకు చెబుదాం' స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించకుండ నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యమంలో జిల్లా అధికారులు, తహశీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీడీఓ కొండన్న హౌసింగ్, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**మాకు న్యాయం చేయండి- మాదవరెడ్డి**

నల్లమాడకు చెంది పోరకల వీరాంజినేయులు గత 15 సంవత్సరాల నుండి నల్లమాడలో కాఫీ హోటల నిర్వహిస్తూ చీటీలు నడుపుతూ ప్రజల నుండి దాదాపు రూ.3కోట్ల వరకు వసూళ్ళు చేసి నల్లమాడ నుంచి గత సంవత్సరం నవంబర్‌లో అదృశ్యమై కనపడకుండ పోయాడని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రజల నుండి చీటీలు, వడ్డీల రూపంలో దాదాపు రూ.3కోట్ల వసూళ్ళు చేసి ప్లాట్లు, పెద్ద మొత్తంలో బంగారు కొనేగోలు చేసి జనం నెత్తిన కుచ్చుటోపి పెట్టాడని కలెక్టర్ ముందు బాధితుతు వాపోయారు. పోరకల వీరాను అరెస్టు చేసి బాధితుకు న్యాయం చేయాలని కోరారు.






# నేడే మార్కెట్‌యార్డు కొత్త కమిటీ ప్రమాణస్వీకారం


ఆర్‌కె ఫిర్దోస్‌భాను, ఖలీల్

హిందూపురం, నవంబర్ 29 ప్రభాతవార్త

గురువారం ఉదయం 10.30గంటలకు స్థానిక మార్కెట్‌యార్డ్‌లో హిందూపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన పాలకమండలి ఛైర్ పర్సన్‌గా ఆర్‌కె ఫిర్దోస్ భాను ఖలీల్, వైస్ ఛైర్మన్‌గా మహేంద్రనాథ్ రెడ్డి, కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. రైతులు, ట్రేడర్లు, వైసిపి శ్రేణులు, ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరుకావాలని నిర్వాహకులు పేర్కొన్నారు.






# ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం జగన్ లక్ష్యం

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

పట్టణ మహిళల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తూ స్వయం సహాయక సంఘాల మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్తర్వులకు మార్కెట్ కల్పించేలా సీఎం జగనన్న ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని టీ సర్కిల్ సమీపంలో మెప్మా అర్బన్ మార్కెట్‌ను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను విక్రయించుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగింది. అందులో భాగమే ఈ మెప్మా అర్బన్ మార్కెట్. వైఎస్ఆర్ చేయూత, ఆసరాతోపాటు సున్నా వడ్డీ రుణాలు తీసుకున్న పొదుపు సంఘాల మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా అర్బన్ మార్కెట్లను అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషకరం అని తెలియజేశారు.


మెప్మా అర్బన్ మార్కెట్‌ను ప్రారంభిస్తున్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్


మార్కెట్‌లోని వస్తువులను పరిశీలిస్తున్న మంత్రి

# ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి , హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 29 ప్రభాతవార్త

డిసెంబర్ 1వతేదీన నుండి మెగా కంప్లీషన్ డ్రైవ్ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు కింద ఇళ్ల నిర్మాణంపై సంబంధితశాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా డిసెంబర్ 1వతేదీ నుండి జనవరి 31వతేదీ వరకు మెగా కంప్లీషన్ డ్రైవ్‌ను సీరియస్‌గా చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో టీంలను ఏర్పాటు చేసుకుని ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనరు,, ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటి సెక్రటరీలు ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. ఇళ్ల నిర్మాణంపై మండల, మున్సిపల్, సచివాలయం స్థాయిలో సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. జనవరిలోపు లక్ష్యానికి అనుగణంగా ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూరి చేసేలా చూడాలన్నారు. బేస్మెంట్‌స్థాయి, ఆర్‌ఎల్, ఆర్‌సి స్థాయిలో వున్న ఇళ్ల నిర్మాణాలను పూర్తయ్యే స్థాయికి తీసుకెళ్లాలన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, అర్బన్ ప్రాంతాల్లో అదనపు సమయం కేటాయించి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్ నెలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తిస్థాయిలో ఇంకా చేరుకోలేదని వెంటనే సోమవారం లోపు ఇళ్ల నిర్మాణాల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఇందులో ఎలాంటి అశ్రద్ధ వుండరాదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి నరసింహారెడ్డి, డిప్యూటి కలెక్టర్ వెంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, మెప్మా పిడి విజయలక్ష్మి, డిఎల్‌డిఒ ఓబులమ్మ, శంకర్, హౌసింగ్ డిఇ కృష్ణారావు, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు, మండల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ డిఒలు, ఎఇలు, ఏపిఎంలు, జిఎంఎంలు, పాల్గొన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్న మేము ఓట్లు తొలగించగలమా..?

- నీ ఊరు, నీ ఇంటి నుంచే ఓట్లపై విచారణ మొదలు పెడదామా..? - ఓడిపోతే హైదరాబాద్‌లో దాక్కునేది ఎవరో అందరికీ తెలుసు - ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి వ్యాఖ్యలపై నిప్పులు చెరిగిన పరిటాల సునీత


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో

ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నాడు.. అతని పార్టీ అధికారంలో ఉంది.. అయినా మేము ఓట్లు తొలగిస్తున్నామని చెప్పేందుకు నోరు ఎలా వచ్చింది అని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. పరిటాల సునీత 50వేల ఓట్లు తొలగిస్తున్నారంటూ ప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద తీవ్రంగా స్పందించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గత ఎన్నికల ముందు నుంచి ఇప్పటి వరకు వేల సంఖ్యలో దొంగఓట్లుచేర్పించి, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మాపై నిందలు వేస్తావా అంటూ ఫైర్ అయ్యారు. ఎన్ని వేలు అన్నది పక్కన పెడితే.. మీ గ్రామంలో మీ ఇంట్లో ఓట్ల లెక్క తేల్చుదామా అంటూ సవాల్ విసిరారు. మీ ఇంట్లో మీ అనుచరులు, కుటుంబ సభ్యుల పేరు మీద డబుల్ ఓట్లు లేకుంటే మేము దేనికైనా సిద్ధం అని సవాల్ విసిరారు. మీ ఇంటి నుంచే ఓట్ల అక్రమాలకు పాల్పడి.. మేము 50 వేల ఓట్లు తొలగిస్తున్నామంటూ ఆరోపణలు చేస్తావా అంటూ విరుచుకుపడ్డారు. అధికారంలో మీరు ఉండి.. మేము అధికారుల్ని బెదిరింపులకు గురి చేస్తున్నామని చెప్పడానికి కాస్తైనా బుద్ర ఉందా అని నిలదీశారు. రాప్తాడులో ఒక డిప్యూటీ తహశీల్దార్ ద్వారా ఎన్ని భోగస్ ఓ ట్లు ఎక్కిం చావో ఆధారాలతో సహా ఇచ్చామన్నారు. బిఎల్‌ఓ స్థాయి సిబ్బందిని కూడా నువ్వు ఫోన్ చేసి బెదిరిస్తున్నావంటే నీకు ఎంత ఓటమి భయం పట్టుకుందో అర్థమవుతోందన్నారు. నువ్వు 2019 ఎన్నికల్లో ఇలా అక్రమంగా ఓట్లు ఎక్కించి గెలిచిన విషయం అందరికీ తెలుసన్నారు. అప్పటి డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీనరసింహం ద్వారా వేల సంఖ్యలో దొంగ ఓట్లు ఎక్కించి గెలిచిన తర్వాత ఆయనకు బహిరంగంగా కృతజ్ఞతలు చెప్పిన విషయం నిజం కాదా అని నిలదీశారు. నా గెలుపులో నీ సహకారం ఉంది అంటూ చెప్పలేదంటావా అని ప్రశ్నించారు. ఆయన ద్వారా అనేక భూ అక్రమాలకు పాల్పడింది కూడా అందరికీ తెలుసన్నారు. ఇప్పుడు ఓటమి భయంతోనే మాపైనే నిందలు వేస్తూ.. కొత్త రాజకీయానికి తెరలేపావన్నారు. ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు ఒక క్రిమినల్ మైండ్ ఉన్న నీ లాంటి వారికే సాధ్యమని విమర్శించారు. ఎన్నికల్లో ఓడిపోతే.. ఊర్లు విడిచి హైదరాబాద్ పోయేది ఎవరో నియోజకవర్గంలో అందరికీ తెలుసన్నారు. 2019 ఎన్నికల్లో మేము ఓడిపోయాం.. అప్పటి నుంచి మా సోషియల్ మీడియా.. మీ సోషియల్ మీడియా చూసుకో.. ఎవరు ప్రజల్లో ఉన్నారో తెలుస్తుందన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఉన్న నువ్వు.. ప్రజల సంగతి పక్కనపెడితే మీ పార్టీ వారు కూడా నిన్ను కలవలేకపోతున్నారని విమర్శించారు. నీ గెలుపు కోసం కష్టపడిన వారు, డబ్బులు ఖర్చు పెట్టిన వారు మీ ఇంటి వద్దకు వస్తే వారి మొహం కూడా చూడకుండా వెళ్లిపోయేది నువ్వు కాదా అని ప్రశ్నించారు. మీ సోదరులైతే సొంత పార్టీ వారిని చెప్పలేని భాషలో తిడుతూ వెనక్కు పంపిన రోజుల్ని వారు మర్చి పో లేదన్నారు. 2024 ఎన్నికల్లో ఇవన్నీ నీ ఓటమికి కచ్చితంగా కారణం అవుతున్నాయన్నారు.

బెదిరింపులు దౌర్జన్యాలు మేము చేయాలనుకుంటే.. 2019 ఎన్నికల్లో నీ అడ్రస్ కూడా ఉండేది కాదన్నారు. 2024 ఎన్నికల తర్వాత నువ్వు మళ్లీ హైదరాబాద్ బాట పట్టక తప్పదని, ఇక మీ సోదరులు ఇప్పటికే తట్టబుట్ట మెల్లగా సర్దుతున్నారని సునీత అన్నారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా ప్రజలతో ఉన్నది ప్రజల పక్షాన నిలబడేది పరిటాల కుటుంబం అని ఆమె స్పష్టం చేశారు.

# జగనన్న గృహాలను శరవేగంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమీక్షా సామవేశంలోమాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో మెగా కన్స్ట్రక్షన్స్ డ్రైవ్ నిర్వహించి శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని స్పందన సమావేశం మందిరం నందు నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు రెండవ విడత అనే కార్యక్రమం అమలుతీరుపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లుతో హౌసింగ్ పిడి నరసయ్య, నోడల్ అధికారి శివారెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి చాంద్‌బాషా, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రషీద్‌ఖాన్, మైన్స్ అండ్‌జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్ సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యంతో అధికారులు నిబంధ్ధత, బాధ్యతతో పని చేయాలని, జగనన్న ఇళ్ళ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు డిసెంబర్ 1వ తేది నుండి జనవరి 30వ తేది వరకు 60 రోజుల పాటు ప్రత్యేకంగా మెగా కంప్లీషన్ డ్రైవ్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డ్రైవ్‌లో ఇప్పటికే 2095 వేల ఇళ్ళ నిర్మాణాలను పూర్తీ చేసేందుకు కృషి చేయాలని, గృహ నిర్మాణ లక్ష్యాలను మండల, గ్రామ, సచివాలయాల వారీగా నిర్దేశించడం జరిగిందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమినిటీ సెక్రటరీలు రానున్న రెండు నెలల్లో జగనన్న ఇళ్ళ నిర్మాణ ప్రతిగిపై ప్రేత్యక దృష్టి కేం ద్రీకరించాలని, ఇళ్ళ నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఐరన్‌కి ఎటువంటి కొరత లేదని, ఇళ్ళ నిర్మాణాలలో లబ్ధిదారులకు పూర్తీ సహకారం అందించాలన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 6847, హిందూపురం నియోజకవర్గంలో 1512, కదిరి నియోజకవర్గంలో 1431, మడకశిర నియోజకవర్గంలో 300, పుట్టపర్తి నియోజకవర్గంలో 6151, రాప్తాడు నియోజకవర్గంలో మూడు మండలాలకు సంబంధించి 1997 ఇళ్ళ నిర్మాణాలను పూర్తీ చేయాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల గృహాల నిర్మాణ పనులలో మన జిల్లాలకు 101 శాతం సాధించడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో ఆయా స్థాయి అధికారులు ప్రత్యేక చొరవతో పనులు పూర్తీ చేయాలని, మీ పరిధిలో చేయలేని పనులు ప్రాజెక్టు డైరెక్టర్ దృష్టికి తెలియజేయాలని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంతలు, మరుగుదొడ్లు ఉండేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా 15సంవత్సరాలు నిండిన యువత పాల్గొనేలా 51 రోజుల పాటు క్రీడా పోటీలను నిర్వహించనుందని, జిల్లా కలెక్టర్ తెలియజేశారు. యువతలో క్రీడా స్ఫూర్తి నింపేలా మారుతున్న జవనశైలిలో ఒత్తిడులను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం 2023 డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి 03 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో బాగంగా క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడల పోటీలు నిర్వహించడంజరుగుతుందన్నారు. 15 సంవత్సరాలు నిండి ఆసక్తిగల వారు ఈ పోటీలలో పాల్గొనవచ్చుని, రాష్ట్ర స్థాయిలో 3 లక్షల పోటీలు జరగనున్నాయని, ఇందులో జిల్లాలో దాదాపు 10 వేల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎంపిడిఓలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, ఎంపిడిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జనవరిలోపు రుద్రం పేట రోడ్డు పనులను పూర్తి చేస్తాం

## - ప్రజా ఆశీస్సులతో ప్రజా స్వామ్య పద్ధతిలో మరోమారు అధికారంలోకి వస్తాం - జనవరి నుంచి రూ.3వేలు పెన్షన్‌ను అందిస్తాం.. - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, నవంబర్ 29 ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు ప్రతి హామీని అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే ఇప్పటికే రుద్రంపేట పంచాయితీ పరిధిలోని ఆలమూరు రోడ్డు బ్రిడ్జి పనులను పూర్తి చేశామని జనవరిలోపు అర్బన్ నియోజకవర్గ బార్డర్ వరకు రోడ్డు పనులనుకూడా పూర్తి చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రం పేట పంచాయితీ పరిధిలోని 3వ సచివాలయంతోపాటు నగరంలోని 23వ డివిజన్ పరిధిలోని 12వ సచివాలయాల పరిధిలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా సచివాలయాల పరిధిలో ఏ ర్పాటు చేసిన వైసీపీ జెండాలను ఆవిష్కరించి ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలకు చేకూరిన ఆర్థిక లబ్ధిని వివరించే ఫ్లెక్సీలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో నూ చేపట్టని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ ప థకాలను అందిస్తున్నారన్నారు. గత టిడిపి పాలనలో సంక్షేమ పథకాలు అందాలి అంటే జన్మభూమి కమిటీలు సూచించిన వారికి మాత్రమే అందేవ న్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్ర లో అన్ని వర్గాల ప్రజల కష్టాలను చూసి చలించి అధికారంలోకి రాగానే నవర త్నాల హామీలను అమలు చేస్తామని ఇచ్చిన మాట మేరకు నాలుగున్న రేళ్ల పాలనలో కోవిడ్ వంటి విపత్తు ఎదురైనా ప్రజల ముంగిటకు పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా సంక్షేమ పథకాలను అమలు చేస న్తున్నారన్నా రు. గతంలో అధికారంలోకి రావడం కోసం చంద్రబాబు నాయుడు 600పై గా హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను 98 శాతం పైగా అమలు చేశారన్నారు. కేవలం సంక్షేమానికే కాకుండా అభివృద్ధికి కూడా అత్యదిక ప్రాధాన్తయ ఇస్తున్నాం"న్నారు. అనంతపురం అర్బన్ నియోజ కవర్గ పరిధిలోని రుద్రం పేటలో రూ.52 కోట్ల అభివృద్ధి పనులను నాలుగున్నరేళ్ల పాలనలో చేపట్టడం జరిగిందన్నారు. రూ.11.5 కోట్లతో ఆలమూరు రోడ్డు బ్రిడ్జి పనులను చేపట్టామని జనవరి లోపు రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామన్నారు. రుద్రంపేట పంచాయితీ పరిధిలో రూ.105 కోట్లను సంక్షేమం కోసం వెచ్చించారని వెల్లడించారు. అదే విధంగా రుద్రంపేట పంచాయితీలో ప్రతి వీధిలోనూ రోడ్లు, డ్రైనేజీ పనులను చేపడుతున్నామని, మీ గడప ముందే జరుగుతున్న అభివృద్ధిని గుర్తించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోమారు వైసీపీకి అండగా నిలవాలని సూచిం చారు. రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతోనే ప్రతిపక్ష పార్టీలు ఓటర్ల జాబితాపై కుంటి సాకులు వెతుక్కుంటున్నాయని ఎద్దేవా చేశారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్ హరిత, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, రూరల్ క్లస్టర్ కన్వీనర్ హుస్సేన్, సర్పంచు సుగాలి పద్మావతి, ఆదినారాయ ణనాయక్, వైస్ ఎంపిపి బాలాజీ, వైసీపీ మహిళా విభాగం నగరాధ్యక్షురాలు కృష్ణవేణి, మాజీ కార్పొరేటర్ పోతులయ్య, ఎంపిటిసిలు మహబూబ్‌బీ, నారాయణమ్మ, సచివాలయ కన్వీనర్లు గోవిందు, జ్యోతి, మల్లికార్జునరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆదినారాయణ నాయక్, కుళ్లాయప్ప, అంజి, గోవిందరెడ్డి, నవీన్, సాధిక్, రాజునాయక్, అక్కులప్ప, సంపంగిరాయుడు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత


వైసీపీ నేతలకు కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

# ఓట్లు దొంగల విషయంలో అప్రమత్తంగా ఉండండి

## - దొంగలే దొంగ అంటూ అధికారులను, ప్రజల్ని తప్పు దోవ పట్టిస్తున్నారు - క్షేత్రస్థాయిలో ప్రతి ఓటును పరిశీలించండి - టిడిపి మేనిఫెస్టోలో పథకాలు ప్రతి ఒక్కరికి తెలిపేలా ప్రచారం చేయండి - చెన్నేకొత్తపల్లి మండల నాయకులతో మాజీ మంత్రి పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త

ఓట్ల దొంగల విషయంలో మనం అప్రమత్తంగా ఉండాలని మరి ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ఓట్లు దొంగల విషయంలో అప్రమ త్తంగా ఉండాలని, మాజీ మంత్రి పరిటాల సునీత నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బుధవారం, చెన్నేకొత్తపల్లి మండల పరిధిలో ఉన్న బిఎల్ఎలు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్ సమావేశం నిర్వహించారు. రామగిరి మండలం శ్రీహరిపురంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ వెరిఫికేషన్, బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. చెన్నేకొత్తపల్లి మండలంలో వైసీపీ నాయకులే ఆ పార్టీకి వ్యతిరేకంగా మారారని ఇలాంటి సమయంలో అక్రమ దారుల్లో గెలిచేందుకు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మరోసారి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే టిడిపి సానుభూతిపరుల ఓట్ల తొలగి ంచడమే కాకుండా అక్రమంగా ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. పైగా మనలిన ఓట్లు తొలగిస్తు న్నారంటూ బుకాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటు మీద ఎంక్వైరీ చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఎక్కడైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. అలాగే 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్ జాబితాలో చేర్చేందుకు చొరవ తీసుకోవాలన్నారు. సమయం తక్కువగా ఉన్న ందున ప్రతి ఒక్కరు ఇదే పని మీద ఉండాలని సునీత అన్నారు. మరోవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. అన్ని వర్గాలకు ఉపయోగపడేలా రూపొందించిన పథ కాలను ప్రతి ఒక్కరికి వివరించాలన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో రాప్తాడు నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచేలా ప్రతి ఒక్క రూ కృషి చేయాలనానరు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరూ నిర్ల క్ష్యం వహించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు చౌదరి, దండు ఓబులేసు, కుంటిమద్ది రంగయ్య,మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి నాయకులు మాడడం సూర్యనారాయణరెడ్డి, గేట్ కిష్ట, పులేటిపల్లి రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# జగన్ పాలనలో వ్యవస్థలు నాశనం...కాలవ

డి.హిరేహాళ్ నవంబరు 29 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి పాలన వ్యవస్థలు సర్వనాశనం అయ్యాయని దీంతో ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పెద్ద అగాదం ఏర్పాడిందని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. ఆయన బుధవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామాల్లో ఎంపీటీసీ మొండి మల్లికార్జున, మాజీ ఎంపీపీ ఎస్.పుష్పావతి పార్టీ శ్రేణులతో కలసి పర్యటించి బాబుషూరిటి -భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమంలో బాగ్గంగా ఇటింటికి తిరిగి ప్రజలకు ఆరు పథకాలు గురించి వివరించారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఇంటింటికి తిరిగి చంద్రబాబునాయుడు నాయకత్వ రాష్ట్రానికి ఎంత అవసరం ఆయన సి.ఎం. కావడం వల్ల వ్యవస్థలు గాడిలో పడుతా యని ప్రజా సంబంధాలు మెరుగు పడుతాయని సూపర్ సిక్స్ పథకాల ద్వార ప్రజలు, రైతులు, నిరుద్యోగుల అభివృద్ధికి ప్రజలకు ఆయన వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల నుండి తమకు మంచి సానుకూలత లభిస్తోందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు ప్రజలు ఏ ప్రభుత్వ కార్యాలయం వేళ్ళే పరిస్తితి లేదని ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్ళి ప్రజలను పలుకరించడంలో విఫలమ య్యారని ఆయన విమర్శించారు. తమ ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమంతో ప్రజల మధ్యకెళ్ళి వారి అవసరాలు తెలుసుకుని అవసరమైన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేవాం "మన్నారు. ఆయన గ్రామంలో అధిక శాతం ఇళ్ళకు వెళ్ళి తెదేపా సూపర్ సిక్స్ కరపత్రాలు ప్రజలకు అందజేసి పథకాలు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి మీ మద్దతు తెలుపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బూత్‌కమిటీ కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, మాజీ కన్వీనర్లు రాజశేఖర్, మాకాసి వెంకటేశులు, తెదేపా శ్రేణులు నారాయణ స్వామి, న్యాయవాది మొండి నాగరాజు, మాజీ ఎంపీటీసీ వెంటేశులు, హేమారెడ్డి, దొడగట్ట రామాంజనేయులు, తిప్పేస్వామి, రాజ, గూళెప్ప, బీమలింగప్ప, శంకర, నరసింగ్‌నాయక్, గవిసిద్దనాయక్, దురగయ్య, మల్లికార్జునరెడ్డి, మల్లికార్జు నగౌడా, శంకరప్ప, వన్నూరుస్వామి, బించే బసప్ప, సోమనగౌడ్, తాయప్ప, బీటీఆర్, రాజు, రమి, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ శ్రేణులతో మాజీ మంత్రి కాలవ


సోమలాపురంలో ఓటర్లతో మంత్రి కాలవ

# గుంతకల్లు ఎమ్మెల్యే జన్మదినోత్సవం.. పామిడి ఫ్లెక్సీల మయం

## - రాబోయేది వైసీపీ ప్రభుత్వమే - వైవీఆర్ ఉన్నత పదవులను అధిరోహించాలి - గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశరెడ్డి - గుంతకల్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలిన వైసీపీ శ్రేణులు

పామిడి, నవంబర్ 29 ప్రభాతవార్త

గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జన్మదినోత్స వాన్ని పురష్కరించుకుని ఆయనకు శుభాకాంక్షలను తెలియజేస్తూ మండలానికి చెందిన వైసీపీ నాయకులు పోటాపోటీగా ఫ్లెక్సీలను వేయటంతో పామిడి పట్టణం ఫ్లెక్సీల మయమైంది. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలంటూ ఆయనకు జన్మదినోత్స వ శుభాకాంక్షలను తెలియజే స్తేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసీపీ శ్రేణులు బుధవారం భారీగా గుంతకల్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బారీఎత్తున తరలివెళ్ళారు. రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకట్రా మిరెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి తిరిగి బాధ్యతలు చేపట్టడం ఖాయమని గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డిని వందలాది కార్యలకర్తల మధ్య పెమ్మక చెన్నకేశవరెడ్డి గజమాలతో సత్కరించి ఆయన చేత జన్మదిన కేకును కట్ చేయించారు. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి పామిడి మండలంతో ప్రత్యేకమైన అనుబంధం ఉన్నదని ఇక్కడి వారంతా ఎలాంటి సమస్యను తీసుకెళ్ళినా ఆయన తక్షణం స్పందించి పరిష్కరించటం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వ పథకాల ద్వార ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారనారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి నియోజకవర్గాన్ని అభి వృద్ధి చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్నారని ఈనేపద్యంలో పామి డి అభివృద్ధికి ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక నిధులను విడుదల చేయించి పట్టణ రూపురేఖలను మార్చబోతున్నారని తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి కార్య కర్తల సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వై.వెం కట్రామి రెడ్డికి దేవుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని దేవుణ్ణి మన స్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, అనుంపల్లి సూరి, ఎం.హెచ్. అనీల్‌కు మార్‌రెడ్డి, మునగల రంగనాయకులు, పి.కొండాపురం ఖాసిం, శివరాథోడ్, రాజు, జనార్ధన్‌రెడ్డి, చుక్కలూరు రామచంద్రారెడ్డి, బెనకల రామిరెడ్డి, చిన్నరాయుడు, అబూసాలెహా, తవిశెల కృష్ణారెడ్డి, రజాక్ తదితరులు పాల్గొన్నారు.


.పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆద్వర్యంలో గుంతకల్లుకు తరులుతున్న వైసీపీ శ్రేణులు


ఎమ్మెల్యే వైవీఆర్‌ను గజమాలతో సత్కరిస్తున్న పెమ్మక చెన్నకేశరెడ్డి


ఎమ్మెల్యే వైవీఆర్ నాయకత్వం వర్ది ల్లాలని నినదిస్తున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి

# సీయం వై.ఎస్.జగన్ పాలనపట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు..!

## -రాష్ట్రానికి మరోమారు జగన్మోహన్‌రెడ్డే సీయం కావాలని కోరుకొంటున్నారు -మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏపీ వ్యవసాయ మిషన్ సభ్యులు రాజారామ్ - కొనకొండ్ల గ్రామంలో అట్టహాసంగా గడప గడపకు మన ప్రభుత్వం ముగింపు కార్యక్రమం

ఉరవకొండ, నవంబర్ 29 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలనపట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తూ మరొకమారు ఆయనే సీయం కావాలని మన స్ఫూర్తిగా కోరుకొంటున్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏపీ వ్యవసాయ మిషన్ సభ్యులు రాజారామ్ అన్నా రు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్లలో బుధవా రం గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం ముగింపు అట్టహాసంగా జరు గా వారు పాల్గొన్నారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గడప గడపకు వెళ్లి గడిచిన నాలుగున్నరేళ్ళ వైసీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజలకు వ్యక్తిగతంగా చేకూరిన లబ్ధిని వివరించే బ్రోచర్లను పంపిణీచేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి జెడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య ఏపీ వ్యవసాయ మిషన్ సభ్యులు రాజారామ్‌తో కలిసి మాట్లాడుతూ సీయం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమమని నియోజకవర్గంలో 76 సచివాలయాల ద్వారా 35,280 గడపలను సందర్శించినట్లు తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్లో 90శాతం సమస్యలను గడప గడపకు నిధులతో పరిష్కరి ంచడం జరిగిందన్నారు. జగన్ సీయం అయ్యాక నాలుగున్నరేళ్ళలో 1,234 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా అందించడం జరిగిందన్నారు. జగన్ పాలనపట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం మాదిరిగా జన్మభూమి కమిటీల పేరుతో దోపిడి చేయలేదని సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లతో లబ్దిదారుల ఇంటికే సంక్షేమాన్ని పారదర్శకంగా అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనీల్‌కుమార్, వజ్రకరూరు, ఉరవకొండ ఎంపీపీలు రమావత్ దేవిబాయి, యం.నరసింహులు, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, పీఏసీఎస్ ఛైర్మెన్లు సుధీర్‌రెడ్డి, వడ్ల షేక్షావలి, కమ్మ, వాల్మీకి కార్పొరేషన్ల డైరెక్టర్లు బి.తేజోనాథ్, రామాంజినేయులు, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు సి.పి.వీరన్న, ఎస్సీ సెల్ రీజినల్ ఇంచార్జ్ పెన్నోబిలేసు, వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యులు జి.యం.ఎస్.మీరాన్‌బాషా, నాయకులు ఈడిగ ప్రసాద్, జి.వనూ ్రరుసాబ్, పామిడి సలీమ్, వడ్ల సలీమ్, దాసరి గోవిందు, బోయ గోవిందు, సంజప్ప, చైతన్య, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు బ్రోచర్లు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ


పైలా నరసింహయ్యతో కలిసి విలేఖరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

# సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా పారిశ్రామిక వాడల అభివృద్ధి కొరకు ప్రభుత్వ పరంగా అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. బుధవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హిందూపురం మండలం పారిశ్రామి వాడ గ్రోత్ సెంటర్, పుట్టపర్తి మండలం కప్పలబండ పారిశ్రామిక వాడల అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా శిలాఫల కాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హిందూ పురం మండలం పారిశ్రామి వాడ గ్రోత్ సెంటర్‌కు రూ.7.15 కోట్లతోను, పుట్టపర్తి మండలం కప్పలబండ పారిశ్రామిక వాడ మౌళిక సదుపాయల కొరకు రూ.11.71 కోట్లు రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయాల కార్పొరేషన్ ద్వారా సూక్ష్మ, చిన్న సంస్థల క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం క్రింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వివిధ కంపెనీల స్థాపనకు ప్లాట్స్ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమల స్థాపన తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమౌతుందని, దీనికై అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు పారిశ్రామిక వేత్తలను ప్రోత్స మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి జోనల్ మేనేజర్ శువన సోని, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, పుట్టపర్తి ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, జడ్పిటిసి లక్ష్మినరసమ్మ, కప్పలబండ సర్పంచ్‌చిన్నపెద్దన్న, ఎంపిటిసి మధురిమ, హిందూపురం ఎంపిటిసి షేక్ షమీంతాజ్, తూముకుంట సర్పంచ్ రత్నమ్మ, నాయకులు అబ్దుల్ ఘని, డిక్కీ పోలా వెంకటరమణ, డిజిఎం దేవకాంతమ్మ, మేనేజర్ ఎపిఎం మల్లికార్జున, పలువురు పారిశ్రామిక కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్, సంబంధిత అధికారులు

# రూసా డిజిటల్ బ్లాక్‌ను ఉపయోగించుకోండి

## - ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో రూసా డిజిటల్ బ్లాక్ భవనాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 29 ప్రభాతవార్త

రూసా డిజిటల్ బ్లాక్‌ను ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో రూసా డిజిటల్ బ్లాక్ భవనాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ.. డిజిటల్ క్లాస్ రూమ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా చదువుకోవాలన్నారు. ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో రూసా డిజిటల్ బ్లాక్‌ను రెండు కోట్ల రూపాయలతో నిర్మించడం జరగగా, అందులో రూసా 97 లక్షల రూపాయలను అందించగా, మిగిలిన మొత్తం కళాశాల మేనేజ్ మెంట్ ట్రస్టు నుంచి నిధులు సమకూర్చడం జరిగిందని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రాజు తెలిపారు. కళాశాలలో 60 లక్షల రూపాయలతో ల్యాబ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూసా డిజిటల్ బ్లాక్‌లో ఆరు డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ఒక వర్చువల్ క్లాస్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఎస్ఈ ట్రస్టు ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, కరస్పాండెంట్ పిఎల్ఎన్ రెడ్డి, వైస్ ప్రెసిడెం ట్ పరుచూరి రమేష్‌బాబు, సెక్రెటరీ నిర్మలమ్మ, మెంబర్లు వేణు గోపాల్, రామిరెడ్డి, రవీం ద్రఎర్రిస్వామి, హిమకర్, ఇతర మెం బర్లు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

# సచివాలయాలతో అందరికీ సంక్షేమం - ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు, నవంబర్ 29 ప్రభాతవార్త

ప్రభుత్వ పాలనను సచివాలయాల ద్వారా ప్రజల చెంతకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దమల్లేపల్లి, చింతకాయమంద గ్రామాల్లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను, కల్లూరు గ్రామంలో రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ గత టిడిపి హయాంలో సామాన్యులు తమ సమస్యలను చెప్పాలంటే ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేక ఇబ్బందులు పడేవారన్నారు. నేడు జగనన్న ప్రభుత్వ పాలనలో సచివాలయాల ద్వారా అలాంటి సమస్యలకు చెక్ పెట్టారన్నారు. రైతులు పట్టణాలకు వెళ్లకుండా గ్రామంలోనే రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు, పంట అమ్మకం వరకు సూచనలు, సలహాలు, పంట రుణాలు వంటి వాటిని ఏర్పాటు చేసి వారి కష్టాలను తీర్చారన్నారు. గ్రామాల్లోని ప్రజలు తమ ఊరు దాటి వెళ్లకుండా ఉన్న ఊరిలోనే వైద్య చికిత్సలు అందించేందుకు వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి దేశంలో ఏరాష్ట్రంలోనూ లేనివిధంగా వైద్య ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**రూ.35 లక్షల నిధులతో తారురోడ్డు నిర్మాణం :** తిమ్మంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి చింతకాయమంద గ్రామంలోకి దాదాపు 35 లక్షల రూపాయల వ్యయంతో నూతన తారురోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం బొప్పేపల్లి పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార క్రమాన్ని నిర్వహించారు. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగాదేవి, తహశీల్దార్ సుమతి, ఎంపిడిఒ వీర్రాజు, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సర్పంచులు విజయలక్ష్మి, రామాంజులరెడ్డి, డాక్టర్లు లోకేష్‌కుమార్, సాయి కీర్తన, మండల జెఇ నరేంద్ర, వైకాపా నాయకులు మునిస్వామి నాయుడు, చంద్రరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న సర్పంచులు విజయలక్ష్మి, రామాంజులరెడ్డి


వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి

# బిసిలపై సిఎం జగన్‌కు కపటప్రేమ - మాజీమంత్రి పల్లె

పుట్టపర్తి టౌన్,నవంబర్ 29, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి బిసిలపై ఉన్నది కపటప్రేమ మాత్రమేనని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుదవారం వైసిపి పాలనలో బిసిలపై దాడుల గురించి రూపొందించిన పుస్తకాన్ని టిడిపి కార్యాలయం నందు పల్లె బిసినాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, నా ఎస్‌టిలు, నాబిసీ లుని అంటున్న జగన్ బిసిల నడ్డీవిరుస్తున్నాడన్నారు. నాలుగున్నరేళ్ళ పాలనలో జగన్ బిసిలకు చేసింది ఏమీ లేదన్నారు. బిసిలకు అధికప్రాధాన్యత ఇచ్చి వారికి పదవులు కేటాయించి వారిఅభివృద్ధికి కృషి చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీనేనని, బిసిలంటే తెలుగుదేశంపార్టీ, తెలుగుదేశం పార్టీ అంటే బిసిలేనన్నారు. జగన్‌పాలనలో బిసిలపై దాడులు, అక్రమ కేసులు తప్ప వారికిచేసి ంది ఏమీలేదని, కులాల పేరుతో కార్పోరేషన్ల ఏర్పాటుచేసి ఛైర్మెన్ పదవుల నుకట్టబెట్టారన్నారు. ఆ కార్పోరేషన్లు ఎలాంటి నిధులు కేటా యించక ఛైర్మన్‌లు ఉత్స వ విగ్రహాల్లా మిగిలారన్నారు. బిసి సబ్‌ప్లాన్ నిధుల నుండి దారి మళ్ళించారని, ఆదరణ లాంటి అనేక బిసి సంక్షేమ పథకాల నురద్దు చేశారని పల్లె ఆరోపించా రు. రాష్ట్రంలో ఎక్కడ చూ సినా బిసి వర్గాల పైనే దాడులు ఎక్కువ య్యాయన్నారు. టిడిప ప్రకటి ంచిన మ్యానిపె . స్టోలో ప్రకటిం చిన సూపర్‌సిక్స్ పథకాలను అ మలు చేసేందుకు సిద్ధంగా ఉందని, రాష్ట్రంలో తెదేపా అధి . కారంలోకి రాగ ానే బిసిలకు రక్ష ణ కల్పించే చట్టాన్ని తీసుకువ స్తామని పల్లె హామీ ఇచ్చారు. జగన్ కపట ప్రేమలో ఎవరూపడరాదని, మాయ మాటలుచెప్పి మోసం చేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వాల్మీకి బోయ సాధికారత అధ్యక్షులు రామాంజినే యులు, బిసి నాయకులు కేశప్ప, వెంకట రమణ, వెంకటేస్, రాజప్ప, కిష్టప్ప, సోము తదితర బిసి నాయకులు పాల్గొన్నారు.


బిసిలపై దాడుల పుస్తకాన్ని ఆవిష్క రిస్తున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తెదేపా బిసి నాయకులు

# ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

కదిరి, నవంబర్ 29 ప్రభాతవార్త

రూరల్ మండల పరిధిలోని కాల సముద్రం గ్రామంలో శ్రీ కోదండరామస్వామి ఆలయ పునఃనిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో సిజిఎఫ్ నిధులతో 1.25 కోట్ల రూపాయలతో పురాతనమైన శ్రీకోదండరామ ఆ లయం నిర్మిస్తున్నామని తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణకై అనేక కార్యక్రమాలు చేపట్టారని, ఆలయాల అభివృద్ధి పనులకు నిధులను విడుదల చేస్తున్నారన్నారు. అనంతరం కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైకాపా నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ కార్యక్రమం చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# చేసిన పనిని ప్రజలకు ముందుకు తీసుకెళ్దాం - ఎమ్మెల్యే

కదిరి, నవంబర్ 29 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీ, రాజీవ్ గాంధీ నగర్ వార్డు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి శాసన సభ్యులు డాక్టర్ పివి.సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు చేసిన మంచిని మనం ప్రతి కుటుంబానికి వివరిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల అధికారులు, వైస్ ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, పట్టణ అధ్యక్షులు, మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచులు, వివిధ శాఖల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సంక్షేమ ఆర్థిక బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

# 'డబుల్ ఇస్మార్ట్'..మరో 100 రోజుల్లో..

డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, ఉస్తాద్ రామ్ పోతినేని మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న షూటింగ్‌లో ప్రధాన తారాగణం పాల్గొంటుంది.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్‌దత్ పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తున్న ఈచిత్రంలో కొందరు ప్రముఖ నటీనటులు కూడ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. సినిమా విడుదల తేదీలో ఎలాంటి మార్పు ఉండదని మేకర్స్ మరోసారి స్పష్టం చేశారు. డబుల్ ఇస్మార్ట్ వచ్చే ఏడాది మార్చి 8న మహాశివరాత్రికి ప్రేక్షకుల ముందుకు రానుంది.. విడుదల తేదీని స్పష్టం చేయటానికి మేకర్స్ వందరోజుల కౌంట్‌డౌన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ రామ్ పోతినేని ట్రెండీ



హెయిర్‌డో, షేడ్స్ ధరించి సూపర్ స్టైలిష్ ఇంకా మ్యాసీవ్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది.. షర్టు, జీన్స్‌తో జాకెట్ ధరించి, తుపాకీని పట్టుకుని టెర్రిఫిక్‌గా కన్పించారు రామ్.. అతని వెనుక చాలా వెపన్స్ ఉన్నాయి. సినిమాలో మనం చూడబోతున్న మాస్, యాక్షన్ వైబ్‌ను పోస్టర్ సూచిస్తోంది. ఇస్మార్ట్ శంకర్‌తో సహా పలు చిత్రాల్లో పూరీ జగన్నాథ్‌కు సెన్సేషనల్ మ్యూజిక్‌అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ డబుల్ ఇస్మార్ట్‌కు సంగీతం అందిస్తున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాద్, చార్మి కౌర్ నిర్మిస్తున్నారు.. సాంకేతికగా అత్యున్నత ప్రమాణాలతో హైబడ్జెట్‌తో డబుల్ ఇస్మార్ట్ రూపొందుతోంది.. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలనుత్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు.. ఈచిత్రం తెలుగు,తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. .

# డిఫరెంట్ రోల్స్!



అందాల భామ రష్మిక మదన్న ఇటీవలకాలంలో తన ప్లానింగ్ డిఫరెంట్‌గా ఉండేలా ప్లాన్ చేస్తుందనే టాక్ విన్పిస్తోంది.. కమర్షియల్ మూవీస్ తోపాటు లేడీ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటిస్తోంది.. అంతేకాకుండా కీలక పాత్రల్లోనటించే అవకాశం వస్తే ఏ మాత్రం మిస్‌కాకుండా చూసుకుంటోందట.. చిన్న పాత్ర అయినా బలంగా ఉంటే చాలు నో అనకుండా చేస్తోంది.. కాగా సీతారామం మూవీలో అఫ్రీన్ రోల్‌లోఎంతగా మెప్పించిందో తెలిసిందే. అన్నిభాషలను బ్యాలెన్స్ చేస్తూ తన కెరీర్‌లో దూసుపోతుందనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.







అబూదబి గ్రాండ్ ప్రిక్స్: ప్రియాంక చోప్రా..

క్రైమ్ సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌లో ఎన్నో చిత్రాలు వచ్చాయి.. మొదటిసారిగా క్లూస్‌టీం ప్రాముఖ్యతను చూపించేలా అథర్వ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈమూవీని నూతలపాటి నరసింహ, అనసూయమ్మ సమర్పణలో పెగ్గోఎంటర్‌టైన్‌మెంట్స్‌బ్యానర్‌పై నిర్మించారు. ఈమూవీలో కార్తీక్ రాజు,సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రానికి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు.. సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ., ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 1న ఈచిత్రం థియేట్రికల్‌లోకి రాబోతోంది.. ఈ క్రమంలో హీరో కార్తీక్ రాజు మీడియాతో మాట్లాడారు.

## 'అథర్వ' చాలా కొత్తగా ఉంటుంది:



**అథర్వ ప్రయాణం ఎలామొదలైంది? మీ పాత్ర ఎలా ఉండబోతోంది?**

దర్శకుడు మహేష్‌రెడ్డి గారిని పది నిముషాలు కథ చెప్పమన్నాను.. కథ ఇంట్రెస్టింగ్‌గా ఉండటంతో ఆ చర్చలుమూడు గంటలపాటు జరిగాయి.. విన్న వెంటనే కథ బాగా నచ్చింది. అలా అథర్వను ప్రారంభించాం.. ఇందులో హీరో పాత్రకు ఆస్తమా ఉంటుంది. అందుకే పోలీసు అవ్వాలనేకోరిక ఉన్నా కాలేకపోతాడు.. చివరకు క్లూస్ టీంలో జాయిన్ అవుతాడు..

**నిర్మాణ విషయంలో నిర్మాతలు ఎలా సహకరించారు?**

నిర్మాతలు (శ్రీనివాస్, సుభాష్) ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. సిని మాకు సెట్లు కావాలంటే సెట్ల వేయిం చారు. మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఖర్చుకు ఎక్కడా వెనుకాడలేదు.

**చిత్రంలో ఉండే కొత్త పాయింట్ ఏంటి?**

క్రైమ్,సస్పెన్స్ థ్రిల్లర్ అన్నీ కూడ ఒకే ఫార్మాట్‌లో ఉంటాయి.. కానీ ఈ మూవీ లోఎలాంటి క్లూస్ లేని ఓ కేసుని ఎలా పరిష్కరించారు అనేది ఆసక్తికరంగా ఉంటుంది... అదే ఈసినిమాలో కొత్త పాయింట్.

**ఇలాంటి సినిమాల్లో నటించటం ఎలాంటి అనుభూతిని ఇచ్చింది?**

ఇలంటి జానర్‌లో నటించే టైంలో ఎక్స్‌ప్రెషన్స్ చాలా ఇంపార్టెంట్.. మన నటన మీదే సినమా అంతా ఆధారపడి ఉంటుంది... నాకు ఈపాత్ర ఛాలెంజింగ్‌గా అన్పించింది.

**ఈచిత్రంలో హీరో, హీరోయిన్ల పాత్ర ఎలా ఉంటుంది?**

క్రైమ్ జర్నలిస్టు (సిమ్రాన్ చౌదరి)గా ఒకరు. సినిమాలో సినిమా హీరోయిన్ (ఐరా)గా మరొకరు నటించారు. రెండు పాత్రలకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. సిమ్రాన్ చౌదరి పాత్రకు, నా క్యారెక్టర్‌కు చిన్న ఫ్లాష్‌బ్యాక్ సీన్ కూడ ఉంటుంది.

**ఈసినిమాను చూసిన తర్వాత క్లూస్‌టీం ఎలా స్పందించింది?**

క్లూస్ టీం కోసం స్పెషల్‌గా షోను వేయించాం.. మూవీని చూసిన వారంతా సంతోషించారు. జనరల్‌గా వాళ్లు క్రైమ్ థ్రిల్లర్‌లను చూడరంట.. కానీ మా అథర్వను చూసి మెచ్చుకున్నారు.. క్లూస్‌టీం ఆఫీసర్లు కార్తీక్ రాజు పాత్రలా ఉండాలని కాంప్లిమెంట్ ఇచ్చారు.

**'కౌసల్య కృష్ణమూర్తి' తర్వాత గ్యాప్ వచ్చింది?**

కౌసల్యా కృష్ణమూర్తి తర్వాత చాలా ఆఫర్లువచ్చాయి.. కానీ ఆ తర్వాత కరోనా వల్ల గ్యాప్ వచ్చింది. ఇపుడు అచితూచి కథలు ఎంచుకుంటున్నాను.. ఏ చిన్న తప్పు జరగకుండా చూసుకుంటున్నాను.. డిసెంబర్7 నుంచి కొత్త సినిమాను ప్రారంభిస్తున్నాను.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఓసినిమా కంప్లీట్ చేశాను..

**ఎలాంటి జానర్‌లో సినిమా చేయాలని ఉంది?**

ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ జానర్‌లో ఈ మూవీని చేయాలని ఉంది.. ఈవివి సత్య నారాయణ గారి స్టైల్‌లో ఓ సినిమాను చేయాలని ఉంది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రాలు చేయాలని ఉంది.

# ధోని నుంచి సర్‌ప్రైజ్ గిఫ్ట్

యూత్‌స్టార్ నితిన్ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా తెరకెక్కుతున్న చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. ఈచిత్రానికి వక్కంతం వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. ట్రైలర్‌తో మంచి బజ్ ఏర్పరచుకున్న ఈచిత్రంయూనిట్ ఇపుడు ప్రమోషన్స్ వేగం పెంచేసింది.. ఈతరుణంలో నితిన్‌కు ఓ సర్‌ప్రైజ్ ఎదురైంది.. క్రికెట్ లెజండ్, భారత జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని నుంచి రావటం విశేషం.. తన ఆటో





గ్రాఫ్ ఉన్న ఓ టీషర్ట్ రావటం జరిగింది.. దీంతో నితిన్ ఈ హ్యాపీ మూమెంట్‌ను ఆ టీషర్ట్ పట్టుకునిఉన్న ఫొటోను షేర్ చేశారు. ఇపుడిది ఇండస్ట్రీలోవైరల్‌గా మారింది. కాగా ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# 'డంకీ'లో తాప్సీతో కుస్తీ సీన్...



షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'డంకీ'..రీసెంట్‌గా లుట్ పుట్ గయా. అనే సాంగ్‌ను డంకీ డ్రాప్2గా మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. హార్డీ పాత్రలో షారూక్. మను పాత్రలో తాప్సీ మధ్య ఉండే ప్రేమను తెలియజేసే ఈ పాటకు వరల్డ్‌వైడ్‌గా అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. ఫ్యాన్స్, సినీ ప్రేక్షకులతోపాటు సంగీతాభిమానులు సైతం ఈ పాటకు ఫిదా అయ్యారు.. ఇపుడు మరోసారి జవాన్ సినిమాలో కుస్తీ గ్రౌండ్ మ్యాజిక్‌ను షారూక్ డంకీలోనూ తాప్సీతో రిపీట్ చేస్తున్నారు. ఈవిషయం తెలిసిన నెటిజన్స్, దీని గురించి సోషల్ మీడియా లో మాట్లాడుకుంటున్నారు.. షారూక్, దీపిక మధ్య జవాన్ మూవీలో చూపించిన కుస్తీ సీన్ ఎంత పాపుల్ అయ్యిందో మనకు తెలిసిందే.. ఇపుడు అదే మ్యాజిక్‌ను డంకీలోనూ రిపీట్ చేయబోతున్నారు కింగ్‌ఖాన్.. దీని గురించి ఫ్యాన్స్ చాలా ఎగ్జయిట్ అవుతూ షారూక్ సరికొత్త రొమాంటిక్ పంథాను కనుగొన్నారని

యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య 'దూత' వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమయ్యారు. 'దూత' నాగచైతన్య నటించిన తొలి వెబ్‌సిరీస్ కావటంతో దీనిపై ప్రేక్షకుల్లో చాలా ఆసక్తినెలకొంది.. సూపర్ నాచురల్‌థ్రిల్లర్‌గా రూపొందిన ఈ వెబ్‌సిరీస్‌కు క్రియేటివ్ డైరెక్టర్ విక్రమ్ కె.కుమార్‌దర్శకత్వం వహించారు. ప్రియా భవానీశంకర్, పార్వతి తిరువోతు, ప్రాచీ దేశాయ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి. బ్యానర్‌పై నిర్మాత శరత్‌మరార్ ఈ వెబ్‌సిరీస్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. డిసెంబర్1న ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సిరీస్ ప్రసారంకానుంది.. ఈ నేపథ్యంలో విక్రమ్ కె.కుమార్ మీడియాతో మాట్లాడారు.

## జర్నలిస్టు లాంటి గట్టి పాత్రలో నాగచైతన్య కన్పిస్తారు



**'దూత'తో ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని పంచబోతున్నారు?**

13బి తర్వాత నేను సూపర్ నాచురల్ జోనర్‌లో సినిమాలుచేయలేదు.. నిజంగా ఆ జానర్‌నుమిస్ అయ్యాను.. వెబ్ నుంచి ఇలాంటి అవకాశం ఇచ్చిన నేపథ్యంలో లాంగర్ ఫార్మాట్‌లో ఇలాంటి జానర్‌ను చేయాలని అనుకున్నాను.. దూత ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. నాగచైతన్య గారికి చెప్పాను.. ఆయనకి చాలా నచ్చింది.. .తర్వాత స్క్రీన్‌ప్లే చేశాను.. ఇదొక సూర్ నాచురల్‌థ్రిల్లర్... చాలా మలుపులు ఉంటాయి.. లాంగర్ ఫార్మాట్‌లో ప్రతి ఎపిసోడనకి ఒక మలుపు ఉండాలి... కథతోపాటు ప్రేక్షకుడిని చివరి వరకూ తీసుకెళ్లాలి. ఇది పెద్ద సవాల్.రైటింగ్ ప్రాసెస్‌ను చాలా ఎంజాయ్ చేశాను. ఈ షోపై ప్రేక్షకుల స్పందన తెలుసుకోవటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

**'దూత' నేపథ్యం ఏంటి?**

ధూత అంటే మెసేంజర్.. ఒక సంఘటనను ప్రజల వద్దకు చేరవేసి జర్నలిస్టు కూడ దూతనే.. ఇది ఒక జర్నలిస్టు నేపథ్యంలో జరుగుతుంది.

**దూత ఆలోచనని వెబ్ కోసమే అనుకున్నారా?**

దూత ఆలోచన ఎప్పటి నుంచో ఉంది. ఆ లోచనను స్క్రీన్‌ప్లేగా రాసుకున్నపుడు మాత్రం వెబ్ సిరీస్‌ను దృష్టిలో పెట్టుకునే రాశాను.కొన్ని ఆలోచనలు రెండుగంటలకే సరిపోతాయి.. ఇంకొన్ని ఆలోచనని చాలా విస్తృతంగా చూపించవచ్చు.. దూత ఆలోచనకు ఎనిమిది ఎపిసోడ్లను హోల్డ్‌చేసే బలం ఉంది.

**వెబ్‌సిరీస్ చేయటం ఎలా అన్పించింది?**

ఓటిటికి ఓ గొప్ప సౌలభ్యం ఉంది.. ఇపుడు విడుదల అవుతున్న దూత దాదాపు 240 దేశాల్లో ప్రసారం కానుంది.. ప్రపంచంలో నలుమూలలా ప్రేక్షకులుచూస్తారు.. మనం కొరియన్, ఫారిన్ షోస్ చూస్తుంటాం. మన తెలుగు షో కూడ వాళ్లు చూడాలనే ఆసక్తి మనకి ఉంటుంది.. దూత సూపర్ నాచురల్ జానర్.. ఇలాంటి జానర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నారు.. మన షోను కూడ వాళ్లు ఎంజాయ్ చేయటం మంచి అనుభూతి.

**నాగచైతన్యకు కథ చెప్పినపుడు ఆయన రియాక్షన్ ఏంటి?**

నేను, చైతు మంచి ఫ్రెండ్స్.. మూడోసారి కలిసి పనిచేశాం.. మనం చేసిన సమయంలోనే చైతుకి ఓ హారర్ కథ చెప్పాను.. అయితే తనకి ఘోస్ట్ స్టోరీస్ అంటే భయం.. హారర్ కథలు వద్దురా నాకు భయం అన్నారు (నవ్వుతూ).. దూత కథ మాత్రం తనకి చాలా నచ్చింది.. ఇదిసూపర్ నాచురల్ థ్రిల్లర్ ఫిక్షనల్ స్టోరీ.

**నాగచైతన్యను డిఫరెంట్ లుక్‌లో చూపిస్తున్నారు కదా.. లుక్ విషయంలో ఎలాంటి కేర్ తీసుకున్నారు?**

దూతకి ముందు ఆయన థాంక్ యు సినిమా చేశారు.. అందులో గడ్డం ఉంటుంది.. అంతకు ముందు చేసిన సినిమా లవ్‌స్టోరీలోకూడ గడ్డంతో కన్పించారు. తను గడ్డంలో చాలా అందంగా కన్పిస్తారు.. నాకు కూడ చైతుని గడ్డం లుక్‌లోనేచూడటం ఇష్టం.. అయితే దూతకి వచ్చేసరికి కొంచెం కొత్తగా ప్రయత్నిద్దాం అన్నారు. క్లీన్ గడ్డంలో కన్పిస్తా ఎలా ఉంటుందో చూడు అన్నారు. .అలా ఒక ఫొటో పంపించారు. క్లీన్ షేవ్.. మీసంలో చాలా అద్భుతంగా కన్పించారు.. అదే లుక్‌ని ఫిక్స్ అయ్యాం..

**జర్నలిస్టు పాత్ర నేపథ్యంలో.. ఫిక్షనల్ స్టోరీ. ఇది చాలా వైవిధ్యంగా అన్పిస్తుంది కదా?**

జర్నలిసుట అంటే చాలా పవర్‌ఫుల్ రోల్.. ప్రజాస్వామ్యంలో జర్నలిజం ఒక మూలస్థంభం.. అందులోనూ ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో చాలా రిస్క్ ఉంటుంది. ఆ వృత్తిలో ఉండాలంటే చలా గట్స్ కావాలి.. అందరూ ఆ పని చేయలేరు.. ఈకథలో అలాంటి పాత్రని చాలా అద్భుతంగా చిత్రీకరించటం జరిగింది. ఈ సూపర్ నాచురల్ థ్రిల్లర్‌లో చాలా లేయర్లు ఉన్నాయి.. అవి ప్రేక్షకులకు తాజా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తాయి.

**మీకు ఇష్టమైన వెబ్‌సిరీస్‌లు?**

ఫ్యామిలీ మ్యాన్, పాతల్ లోక్, స్కాం, జూబ్లీ ఇలా చాలా షోస్ ఇష్టం.

# అభిమానుల రుణం తీర్చుకోలేను: 'సుడిగాలి' సుధీర్

బుల్లితెరపై సుడిగాలి సుధీర్‌కు ఉన్న క్రేజ్ తెలిసిందే.. ఆయన ఇపుడు హీరోగా నటించిన చిత్రం కాలింగ్ సహస్ర.. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో రూపొందుతోది.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సుధీర్‌సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 1న విడుదల చేస్తున్నారు. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం నిర్వహించారు.. జేడీ చక్రవర్తి, దర్శకుడు దశరథ్, బొమ్మరిల్లు భాస్కర్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు.. సుడిగాలి సుధీర్



మాట్లాడుతూ, నాకు మంచి పాత్రను, సవాల్‌తో కూడుకున్న పాత్రను ఇచ్చిన అరుణ్‌గారికి ధన్యవాదాలు అన్నారు. నాలోని ఇంకోకోణాన్నిచూపించేపాత్ర వచ్చిందన్నారు. డాలీషాతో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఆమె నటిస్తూ ఉంటే ఎంతో కాంపిటేటివ్‌గా అన్పించిందన్నారు. బెక్కెం వేణుగోపాల్‌గారు మా చిత్రం ప్రమోట్‌లో సాయం చేశారనానరు. మంచి థియేటర్లలో విడుదల చేసేలా హెల్ప్‌చేశార్నారు.. అందరికీ ఎప్పటికీ రుణపడిఉంటానని అన్నారు. ఎన్ని జన్మలు ఎత్తినా ఆ రుణం తీర్చుకోలేనని అన్నారు.'గాలోడు' సినిమా అభిమానుల వల్లే హిట్ అయ్యిందని తెలిపారు. ఇకపై కొత్త కంటెంట్, మంచి సినిమాలు తీస్తానన్నారు. 1వ తేదీన మా సినిమాను చూడండి అని కోరారు. కార్యక్రమంలో నిర్మాత బెక్కెం వేణుగోపాల్, విజేష్ తయాలన, వెంకటేశ్వర్లు కాటూరి, దర్శకుడు దశరద్, బొమ్మరిల్లు భాస్కర్, నందినీరెరడ్డి, అరుణ్ విక్కిరాల, జెడి చక్రవర్తి, డాలీషా, బలగం వేణు,విరాజ్ అశ్విన్ తదితరులు ప్రసంగించారు.